నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES

- కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి
- ప్రతిపక్ష నేతల మాటలు నమ్మి మోసపోవద్దు
- స్వరాష్ట్రంలోనే అన్ని వర్గాల అభివృద్ధి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

8



అప్పన్నపల్లిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హారతి ఇస్తున్న మహిళలు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం

- 70 ఏండ్లు పట్టించుకోని వారు ఇప్పుడేం చేస్తారు



రుద్రారంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

## మరింత అభివృద్ధికి కారు గెలవాలి

8

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే..
- 24 గంటల కరెంటు ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యం
- అభివృద్ధే నా అభిమతం
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ కుటిలబుద్ధిని వివరించాలి
- మాయమాటలతో మోసం చేసేందుకు వస్తున్నారు.. జాగ్రత్త
- సీఎం కేసీఆర్‌పై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నది
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8



అంత్వార్‌లో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

8

## అభివృద్ధికి పట్టం కట్టాలి

- బీఆర్‌ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంట్
- పూటకో సీఎం మారే పార్టీ కావాలా.. తేల్చుకోవాలి
- పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

# మొండిచేయి
## కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

- రెండో విడుత టికెట్ల జాబితాతో ఆశావహుల నిరాశ
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు
- ఎర్రశేఖర్, సీతమ్మ, ప్రదీప్‌గౌడ్, మేఘారెడ్డికి షాక్
- సర్వేల్లో గెలుస్తారన్న వారి పేర్లు గల్లంతు
- టికెట్లు కేటాయించకపోవడంతో తీవ్ర అసహనం
- అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అల్టిమేటం

కాంగ్రెస్ 'హస్త'వ్యస్తంగా మారింది. అధిష్టానం 45 మందితో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించడంతో పార్టీలో అసమ్మతి భగ్గుమన్నది. ఇప్పటికే మొదటి విడుత కేటాయింపులో టికెట్లు దక్కని వారి నుంచి ఆగ్రహజ్వాలలు రగులుతుండగా.. తాజాగా రెండో విడుతతో అసమ్మతికి ఆజ్యం పోసినట్లైంది. సర్వేల్లో గెలుస్తారని ప్రకటించిన వారి పేర్లు గల్లంతు కావడంతో ఆశావహులు నిరాశకు గురయ్యారు. జడ్చర్లలో ఎర్రశేఖర్‌కు, దేవరకద్రలో ప్రదీప్‌గౌడ్‌కు రెడ్ సిగ్నల్ ఇవ్వగా.. వనపర్తిలో మేఘారెడ్డికి, మక్తల్ సీటు ఆశించిన సీతమ్మకు ఊహించని షాక్ తగిలింది. దీంతో పార్టీ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగం జనార్దన్‌రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తన జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. వెంటనే అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అందరూ అల్టిమేటం జారీ చేశారు. గెలిచే సత్తా ఉన్నా.. తమకు టికెట్లు ఎందుకు కేటాయించలేదని నిలదీశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ఏది ఏమైనా వారికి మద్దతిచ్చేది లేదన్నారు. అవసరమైతే కాంగ్రెస్ రెబల్స్‌గా రేసులో ఉంటామని కొందరు చెబుతుండగా.. మరికొందరు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

సెంటర్ స్ప్రెడ్‌లో..



- గెలిచే సత్తా ఉన్నా.. టికెట్లు ఎందుకివ్వలేదని ఎక్కడికక్కడ నిలదీత
- అన్యాయం చేశారని అసమ్మతి నేతల ఆగ్రహం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరికలు
- చిన్నారెడ్డికి మద్దతిచ్చేది లేదన్న మేఘారెడ్డి వర్గం
- అయోమయంలో హస్తం పార్టీ శ్రేణులు